క్లుప్తంగా

బూత్‌స్థాయి అధికారులకు శిక్షణ

రౌతులపూడి: ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు మండలంలోని బూత్‌స్థాయి అధికారులు (బీఎల్‌ఓ)కు గురువారం ఒక్క రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 49 మంది బీఎల్‌ఓలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. బీఎల్‌ఓలు గ్రామాల్లో పర్యటించి ఓటరులకు అవగాహన కల్పించాలన్నారు. ఓటర్లతో గౌరవంగా, మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. ఫారం -6, 7, 8, ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు. అనంతరం బీఎల్‌ఓలకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్‌ఓ ఆలీ, ఎన్నికల సీనియర్ అసిస్టెంట్ డీవీ సాయివర్మ, తహసీల్దార్ నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్వాంటమ్ కంప్యూటింగ్ నేర్చుకోవాలి



వర్క్‌షాపులో పాల్గొన్న విద్యార్థులు

గండేపల్లి: విద్యార్థులు క్వాంటమ్ కంప్యూటింగ్ నేర్చుకోవాలని ప్రగతి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ పి. కృష్ణారావు సూచించారు. సూరంపాలెం ప్రగతి ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ మూడో సంవత్సరం విద్యార్థులకు క్వాంటమ్ కంప్యూటింగ్ ఫర్ డేటా ఇంటెన్సివ్ అప్లికేషన్స్ అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించే వర్క్ షాప్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా ఈ వర్క్‌షాపు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో బ్రెయినోవిజన్ టెక్నికల్ హెడ్ సాయి పవన్ వెలిదెండ్ల, డేటా సైన్స్ విభాగాధిపతి ఎంవీ రాజేష్, డైరెక్టర్ ఎంవీ హరనాథబాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

తిమ్మరాజుచెరువు ఆయకట్టుకు నీరు విడుదల



ఏలేరు ప్రాజెక్టు నుంచి ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

ఏలేశ్వరం: స్థానిక ఏలేరు ప్రాజెక్టు నుంచి తిమ్మరాజుచెరువు ఆయకట్టుకు గురువారం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ నీటిని విడుదల చేశారు. ఏలేరు ప్రాజెక్టు వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేసి నీటిని దిగువకు వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఎకరాకూ సాగునీటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. రైతులకు పూర్తిస్థాయిలో సాగు నీరు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కౌన్సిలర్లు బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, పీఏసీఎస్ చైర్మన్ పెంట కోట మోహన్, నీటిసంఘం చైర్మన్ ఎస్‌జీవీ సుబ్బరాజు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు జ్యోతుల పెదబాబు, చిక్కాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

మండల అధికారుల నంబర్లు

ఏలేశ్వరం:	
తహసీల్దార్	- 98499 03921
ఎండీపీఓ కార్యాలయం	- 98493 36599
ఎంఈఓ	- 94942 10420
ఎపీఓ	- 70939 98217
ఎపీఎం	- 73373 16825
ఎస్సై	- 94409 04835
మండల వైద్యాధికారి	- 99662 06287
నగర పంచాయతీ కమిషనర్	- 96520 65430
మండల వ్యవసాయాధికారి	- 83310 56609
ఫారెస్టు రేంజర్	- 94403 28540
కిర్లంపూడి:	
తహసీల్దార్	- 98499 03886
ఎంపీడీఓ	- 91009 70617
ఎంఈఓ	- 90009 12335
ఎంఈఓ-2	- 98487 43433
ఏపీఓ	- 83744 46309
ఏపీఎం	- 96523 04151
ఎస్సై	- 94409 04834
కిర్లంపూడి వైద్యాధికారి	- 77024 41029
వీరవరం వైద్యాధికారి	- 89193 43269
గెద్దనాపల్లి వైద్యాధికారి	- 81066 28018
మండల వ్యవసాయాధికారి	- 83310 56601
కిర్లంపూడి పశువైద్యాధికారి	- 89580 44698
భూపాలపట్నం పశువైద్యాధికారి	- 95429 08025
వీరవరం పశువైద్యాధికారి	- 89789 41840
హౌసింగ్ ఏఈ	- 70939 30461
ఇంజినీరింగ్ అధికారి	- 97014 77778

మండల అధికారుల నంబర్లు

కోటనందూరు:	
తహసీల్దార్	80088 03205
ఎంపీడీఓ	98496 63415
మండల వైద్యాధికారి	76750 32399
వ్యవసాయాధికారి	83310 56617
ఎంఈఓ-1	89856 02864
ఎంఈఓ-2	96529 81857
కోటనందూరు పశువైద్యాధికారి	86398 13895
పాతకొట్టాం పశువైద్యాధికారి	94919 34613
ఎస్సై	94409 00773
వెలుగు ఏపీఎం,	80088 04895
ఉపాధిహామీ ఏపీఓ,	70939 98217

బాబుకు వెన్నుపోటు వెన్నతో పెట్టిన విద్య

- వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా
- తొండంగిలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీపై విస్తృతస్థాయి సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న దాడిశెట్టి రాజా



సమావేశానికి హాజరైన వైఎస్సార్ సీపీ శ్రేణులు

తొండంగి: మోసపూరిత హామీలతో ప్రజలను నమ్మించి వెన్నుపోటు పొడవడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా అన్నారు. తొండంగిలో గురువారం పార్టీ మండల కన్వీనర్ బత్తుల వీరబాబు అధ్యక్షతన బాబూ ష్యూరిటీ- మోసం గ్యారంటీపై మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు దాడిశెట్టి రాజా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చంద్రబాబు ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్‌తో పాటు 143 సంక్షేమ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. గత ఎన్నికల్లో 600 హామీలు ప్రకటించి మోసం చేశారన్నారు. 2024 ఎన్నికలకు ముందు చంద్రబాబు, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటూ సంతకాలు చేసి ఇచ్చిన ప్రతిజ్ఞ ప్రమాణ పత్రాలను సభలో వినిపించారు.

గిట్టుబాటు ధర లేక రైతులు విలవిల

రైతులు పండించిన ఆయిల్ పామ్, కోకో, మామిడి, పొగాకు, పచ్చి మిర్చి వంటి పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని దాడిశెట్టి రాజా ధ్వజమెత్తారు. ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యం సొమ్ముల బకాయిలు రైతులకు ఇంకా చెల్లించలేదన్నారు. పోలవరం ఎత్తు తగ్గించకుండా ఉండేందుకు, నిధుల కేటాయింపు, ప్రత్యేక హోదా విషయంలో కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ పంటలకు గిట్టుబాటు ధర కల్పించారన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా నాడు–నేడులో జగన్ అభివృద్ధి చేస్తే వాటి వద్ద తండ్రి చంద్రబాబు, కొడుకు లోకేష్ ఫొటోలు దిగి ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయాలన్నారు. కూటమి ప్రభుత్వ మోసాలపై ప్రజలు ప్రశ్నించాలన్నారు. వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి పాలనలో చంద్రబాబు, వైఎస్సార్ సీపీ హయాంలో మాజీ సీఎం జగన్ అందించిన లబ్ధిని బేరీజు వేసుకునేలా ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలని సూచించారు. పార్టీ నేత యనమల కృష్ణుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు, అన్నదాత సుఖీభవ వంటి హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సమష్టిగా చంద్రబాబు మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పంచాయతీ రాజ్ విభాగం కార్యదర్శి కొయ్యా మురళి, ఉమ్మడి జిల్లా జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ ఎం. పద్మలత, తొండంగి మండల కన్వీనర్ బత్తుల వీరబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, రాష్ట్ర పెరిక కార్పొరేషన్ మాజీ చైర్మన్ పురుషోత్తం గంగాభవాని, పార్టీ రాష్ట్ర యూత్‌వింగ్ సెక్రటరీ మడదా హేమంత్, పార్టీ మండల యూత్ కన్వీనర్ పప్పల వెంకట్, రాష్ట్రబూత్ కమిటీ జనరల్ సెక్రటరీ బెక్కం చంద్రగిరి, పార్టీ జిల్లా కార్యదర్శి సాపిశెట్టి చిన్న, ఇంటెలెక్చువల్ వింగ్ సెక్రటరీ ఎలిశెట్టి గిరి, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు అంగుళూరి సుశీలారాణి, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పి.రామకృష్ణ పాల్గొన్నారు.

అబద్ధాలు చెప్పడంలో చంద్రబాబు దిట్ట

వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



కిర్లంపూడి: అధికారం కోసం ప్రజలకు అబద్ధాలు చెప్పడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిట్ట అని వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల సమయంలో అమలు కాని హామీలు ఇచ్చి గద్దెనెక్కి ఏడాది దాటినా హామీలు నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజల్లో తీసుకెళ్లేందుకు బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ సభలకు వైఎస్సార్ సీపీ శ్రీకారం చుట్టిందన్నారు. నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో జరుగుతున్న బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ సభలను జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ శ్రేణులకు గిరిబాబు పిలుపునిచ్చారు.

నేడు వైఎస్సార్ సీపీ మండల స్థాయి సమావేశం

ఏలేశ్వరం: బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ కార్యక్రమంపై ఏలేశ్వరం పట్టణంలో శుక్రవారం వైఎస్సార్ సీపీ మండలస్థాయి సమావేశం నిర్వహించనున్నట్టు గురువారం ఆ పార్టీ మండల కన్వీనర్ గొల్లపల్లి సురేష్ తెలిపారు. ఏలేశ్వరం రూరల్ పరిధిలో జరిగే సమావేశాన్ని స్థానిక లారీ యూనియన్ కల్యాణ మండపంలో నిర్వహించనున్నారు. పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ముఖ్య అతిథిగా హాజరతారని తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సురేష్ కోరారు.

అస్వస్థతకు గురైన విద్యార్థినులకు పరామర్శ



జగ్గంపేట సీహెచ్‌సీలో విద్యార్థినులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి తోట నరసింహం

జగ్గంపేట: మండలం కాండ్రేగుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అస్వస్థతకు గురై జగ్గంపేట కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స పొందుతున్న ముగ్గురు విద్యార్థినులను మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం పరామర్శించి ధైర్యం చెప్పారు. సీహెచ్‌సీ డాక్టర్లతో మాట్లాడి విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. డీహైడ్రేషన్ వల్లే విద్యార్థినులు కళ్లు తిరిగి పడిపోయినట్టు డాక్టర్లు వివరించారు. విద్యార్థినుల తల్లిదండ్రులతో ఆయన మాట్లాడారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు తగ్గ తరగతి గదులు లేవని, ఇరుకైన గదుల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉండటంతో ఉక్కబోతకు గురై ఇలాంటి పరిస్థితి వచ్చిందని గ్రామస్తులు తోటకు వివరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రామకుర్తి జగాల్, కరుటూరి వీర్రాజు, వరుపుల సూరిబాబు, రావుల గణేష్ రాజా, తులా రామారావు, భూమాడ గణపతి, సప్పా రఘునాథ్, కాపారపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులను పరామర్శించిన రమేష్

జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తుమ్ములపల్లి రమేష్ కాండ్రేగుల పాఠశాలలో అస్వస్థతకు గురైన విద్యార్థులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

10 మంది వాహనదారులకు జరిమానా



కోటనందూరులో వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై రామకృష్ణ

కోటనందూరు: నిబంధనలకు విరుద్ధమైన నంబరు ప్లేట్లతో తిరుగుతున్న 10 మంది వాహనదారులకు జరిమానా విధించినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం నంబర్ ప్లేట్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలపై సరైన ఫాంట్, పరిమాణం, ఫార్మెట్‌లో లేని నంబరు ప్లేట్లను తొలగించి వాహనదారులకు అపరాధ రుసుం విధించారు. ఈ సందర్భంగా ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ వాహనదారులు కచ్చితంగా రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. నంబరు ప్లేట్ల విషయంతో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో మెలగాలి



సమావేశంలో మాట్లాడుతున్న కళాశాల చైర్మన్ శేషారెడ్డి

గండేపల్లి: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో మెలగాలని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎస్.శేషారెడ్డి సూచించారు. మండలంలోని సూరంపాలెం ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాలలో ఈసీఇ, మెకానికల్, సీసీఎన్, సివిల్ బ్రాంచ్‌లకు ప్రథమ సంవత్సరం తరగతులు ప్రారంభం సందర్భంగా గురువారం విద్యార్థులు, తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ వంతు సహకారం అందిస్తే పిల్లలు అనుకున్న లక్ష్యాలు చేరుకుంటారన్నారు. పేదవాడిగా పుట్టడం మన తప్పు కాదని కానీ పేదవాడిగా మరణిస్తే మాత్రం అది మన తప్పేనన్నారు. తల్లిదండ్రులు తరచూ కళాశాలకు వచ్చి విద్యార్థుల హాజరు, ఇతర సమాచారం తెలుసుకోవాలన్నారు. విద్యార్థులంతా క్రమ శిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కౌలు వేలం ద్వారా రూ.6 లక్షల ఆదాయం

తొండంగి: గ్రామంలోని పిఠాపురం శ్రీసంస్థానం భూములకు గురువారం స్థానిక శివాలయం ఆవరణలో కౌలు వేలం నిర్వహించారు. 30 బిట్లుగా 65.62 ఎకరాలకు కౌలు వేలం నిర్వహించగా రూ.6,02,550 ఆదాయం వచ్చిందని ఈవో నున్న శ్రీరాములు తెలిపారు. ఈ భూములకు గతంలో రూ.5,75,500 ఆదాయం రాగా ఈసారి రూ.27 వేలు అదనంగా వచ్చిందన్నారు. మరో రెండు రోజుల పాటు వేలం ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కాగా తమకు బకాయిలు లేనప్పటికీ వేలంలో పాల్గొననివ్వలేదంటూ కొంతమంది రైతులు ఆరోపించారు. దీంతో కొద్దిసేపు వేలం రసాబాసగా మారింది. అనంతరం అధికారులు కౌలు ప్రక్రియను యథావిధిగా కొనసాగించారు. కార్యక్రమంలో దేవదాయ, ధర్మాదాయశాఖ పర్యవేక్షకులు వీరభద్రరావు, వడ్డి శ్రీనివాస్, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సిరిపురంలో విద్యార్థుల ఆందోళన

ఏలేశ్వరం: మండలంలోని సిరిపురంలో గురువారం విద్యార్థులు ఆందోళన చేశారు. గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో మిడ్డే మీల్స్‌పై నిరసన తెలిపారు. మిడ్డే మీల్స్‌లో అన్నం సరిగ్గా ఉడకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిడ్డేమీల్స్‌కు చెందిన కూరగాయాలు, గ్రుడ్లును నిర్వాహకులు తమ ఇళ్లకు తీసుకువెళ్లిపోతున్నారని ఆరోపించారు.

తాగునీరు వృథా



కాకరాపల్లిలో వృథాగా పోతున్న తాగునీరు

కోటనందూరు: మండలంలోని కాకరాపల్లి దుర్గమ్మ గుడి ప్రాంతంలో తాగునీరు వృథాగా పోతోంది. బోరు నుంచి ట్యాంకుకు నీరు వెళ్లే పైపులైను దుర్గమ్మగుడి ప్రాంతంలో శిథిలమై తాగునీరు వృథాగా పోతోంది. వృథా నీటితో తుని-నర్సీపట్నం రోడ్డుకు పెద్ద గుంత ఏర్పడింది. రాత్రి వేళల్లో ద్విచక్రవాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. వేసవిని తలపించి ఎండలు కాస్తున్న నేపథ్యంలో తాగునీటిని ఒడిసి పట్టాల్సిన అధికారులు సమస్యను పరిష్కరించకుండా చోద్యం చూస్తున్నారు. సమస్య కళ్లముందు కనిపిస్తున్నా తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పైపులైనుకు మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

రైతులకు రాయితీపై కొబ్బరి మొక్కలు



తేటగుంట ఉద్యాన క్షేత్రంలో కొబ్బరి మొక్కలను పరిశీలిస్తున్న జిల్లా అధికారి విజయలక్ష్మి

తుని రూరల్: తేటగుంట ఉద్యాన క్షేత్రంలో రాయితీపై అందిస్తున్న కొబ్బరి మొక్కలు రైతులందరికీ చేరాలని జిల్లా ఉద్యాన అధికారి జి.విజయలక్ష్మి సూచించారు. గురువారం ఆమె తేటగుంట ఉద్యాన క్షేత్రాన్ని సందర్శించారు. ఈసీ టాల్ రకం కొబ్బరి మొక్క రూ.60కే రైతులకు అందజేయాలన్నారు. జీడిమామిడి మొక్కలను నెలరోజుల్లో రైతులకు అందించేందుకు సిద్ధం చేయాలని ఉద్యాన అధికారి సుజాతకు సూచించారు. రాయితీ మొక్కలను ఉద్యాన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



తునిలో బరియల్ గ్రౌండ్ అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ భువనసుందరి

తుని: పట్టణాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ నార్ల భువనసుందరి అన్నారు. స్థానిక ఇసుకలపేటలో రూ.70 లక్షలతో చేపట్టిన బరియల్ గ్రౌండ్ అభివృద్ధి పనులను మున్సిపల్ కమిషనర్ వెంకటరావుతో కలిసి గురువారం ఆమె పరిశీలించారు. పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పనులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కోలా శ్రీను, సిద్దాంతపు సత్తిబాబు, మల్లంపల్లి రాజేష్, పదిలం రాజు, డీఈ చల్లకొండ సతీష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఆయిల్ పామ్ మెగా ప్లాంటేషన్ డ్రైవ్

గోకవరం: స్థానిక రంపయర్రంపాలెం వెళ్లే మార్గంలో కాలువ వంతెన సమీపంలో శుక్రవారం ఆయిల్ పామ్‌పై మెగా ప్లాంటేషన్ డ్రైవ్ నిర్వహించనున్నట్టు కోరుకొండ ఉద్యానశాఖ అధికారి రినీ తెలిపారు. ఉదయం 10 గంటలకు నిర్వహించే ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా కలెక్టర్ ప్రశాంతి ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కనకదుర్గమ్మకు నేడు శాకంబరి అలంకరణ

గోకవరం: గ్రామంలో ప్రసిద్ధిగాంచిన దేవీచౌక్ ఆలయంలో కొలువైన కనకదుర్గమ్మ శుక్రవారం శాకంబరి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. సుమారు వెయ్యి కేజీల కాయగూరలు, వివిధ రకాల పండ్లతో అమ్మవారిని అలంకరించనున్నట్టు ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ వల్లూరి జగన్నాథశర్మ, శ్రీనివాస్‌శర్మ తెలిపారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాలని కోరారు.

హాస్టల్‌లో తనిఖీలు



విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ రామకృష్ణ

గోకవరం: స్థానిక సాంఘిక, సంక్షేమ బాలుర వసతి గృహాలను తహసీల్దార్ పి.రామకృష్ణ గురువారం పరిశీలించారు. కిచెన్, స్టోర్, హాస్టల్, బాత్ రూమ్‌లను ఆయన తనిఖీలు చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు పెడుతున్నారా ? అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. హాస్టల్‌లోని సమస్యలు ఏమైనా ఉన్నాయా అని వార్డెన్ రామకృష్ణను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌ను ఆనుకుని ఉన్న మార్కెట్ యార్డు పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడంతో విష సర్పాలు, కోతులు హాస్టల్‌లోకి ప్రవేశిస్తున్నాయని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. మంచినీటి సమస్య, ఇన్వేటర్‌ను ఏర్పాటు చేయాలని ఆయనను కోరారు. ఆర్ఐ ఎండీ అహ్మద్ వల్లీ, హాస్టల్ సిబ్బంది ఉన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

శంఖవరం: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో ఏఈ కుమార్ గురువారం తెలిపారు. మండలంలోని శంఖవరం, జి.కొత్తపల్లి, గౌరంపేట, పి.మల్లాపురం, వేళంగి, నెల్లిపూడి, కొంతంగి తదితర గ్రామాలకు ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నేడు ఎనిమిది గ్రామాల్లో పవర్ కట్

ప్రత్తిపాడు: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం ఏలూరు, శాంతిఆశ్రమం 11 కేవీ ఫీడర్ల పరిధిలోని ఎనిమిది గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని జగ్గంపేట విద్యుత్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.వీరభద్రరావు తెలిపారు. ఏలూరు, టి.రాయవరం, పి.జగన్నాథపురం, వెంకటనగరం, ఉద్దండ జగన్నాథపురం, వాకపల్లి, పోతులూరు, శాంతి ఆశ్రమం గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఈఈ వీరభద్రరావు కోరారు.

కిర్లంపూడి: వీరవరం సబ్ స్టేషన్ పరిధిలోని వీరవరం, రాజుపాలెం, గోనేడ ఫీడర్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో జగ్గంపేట ఏఈ బి.వీరభద్రరావు తెలిపారు. మండలంలోని రామచంద్రపురం, తామరాడ, గోనేడ, పాలెం, వీరవరం, రాజుపాలెం, ముక్కొల్లు, రామకృష్ణాపురం, జగపతినగరం గ్రామాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జగ్గంపేట: మండలంలోని ఇర్రిపాక, నరేంద్రపట్నం ఫీడర్ల పరిధిలో విద్యుత్ లైన్లపై ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శుక్రువారం పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని స్థానిక విద్యుత్‌శాఖ డీఈ వీరభద్రరావు తెలిపారు. జగ్గంపేటలోని కాకినాడ రోడ్డు, మెయిన్ రోడ్డు, కోనేటి వీధి, మార్కెట్ వీధి, నరేంద్రపట్నం, మామిడాడ గ్రామాలతో పాటు వ్యవసాయ బోర్లకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కాట్రావులపల్లిలో ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా సీతానగరం, కాట్రావులపల్లి గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు.

గోకవరం: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ట్రాన్స్ కో ఏఈ జేపీబీ నటరాజన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్‌డీఎస్ఎస్ పథకంలో ఏర్పాటు చేస్తున్న కొత్తలైను ఏర్పాటులో భాగంగా మల్లవరం లోకల్ ఫీడర్ పరిధిలోని కొత్తపల్లి, రాజుపాలెం, కామరాజుపేట, సూదికొండ, గంగంపాలెం, ఠాకూరుపాలెం, జగన్నాథపురం, మల్లవరం, భూపతిపాలెం, ఉమ్మెత్త గ్రామాల్లో శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

అంతర సాగుతో అదనపు ఆదాయం



ఎన్.చామవరంలో పత్తిలో అంతర పంటగా సాగు చేస్తున్న దేశవాళి ఉల్లిపంట

తుని రూరల్: మండలంలో పలువురు రైతులు పత్తిలో అంతర పంటగా ఉల్లిని సాగు చేస్తున్నారు. వి.కొత్తూరు, ఎన్.చామవరం, హెచ్.కొత్తూరు, తదితర గ్రామాలకు చెందిన రైతుల పత్తి నాట్లతో సమాంతరంగా దేశవాళి ఉల్లి విత్తనాలు నాటారు. పత్తి ఫలసాయం అందడానికి మూడు నెలలు సమయం పడుతుండడంతో అంతకంటే ముందే ఫలసాయం చేతికి అందివచ్చే దేశవాళి ఉల్లిని వేశామని రైతులు పేర్కొన్నారు. దేశవాళి ఉల్లికి డిమాండ్ ఉండడం, సొంత అవసరాలకు అనుకూలంగా ఉండడంతో పత్తిలో ఉల్లిని అంతర పంటగా సాగు చేస్తున్నామన్నారు. కొంతమంది రైతులు పత్తిలో చేమదుంప సాగును చేపట్టారు.

గోకవరం సొసైటీ చైర్మన్‌గా సత్తిబాబు ప్రమాణ స్వీకారం



గోకవరం సొసైటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిస్తున్న సత్తిబాబు

గోకవరం: స్థానిక విశాల సహకార పరపతి సంఘం చైర్మన్‌గా గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు గాజింగం సత్తిబాబు గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొని నూతన చైర్మన్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం స్థానిక సూర్య ఫంక్షన్ హాలులో జరిగిన కార్యక్రమంలో నూతన చైర్మన్‌ను స్థానిక నాయకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. తొలుత గ్రామంలో భారీ ర్యాలీ చేపట్టారు. అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

దేవతా దర్శన యాత్రకు బస్సులు

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): ఆషాఢమాసం సందర్భంగా ఆషాఢ దేవతా దర్శిని పేరుతో ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు కాకినాడ డిపో మేనేజర్ భాస్కరరావు తెలిపారు. స్థానిక డిపో నుంచి గురువారం ఆషాఢ దేవతా దర్శిని ప్రత్యేక సర్వీసును ఆయన ప్రారంభించారు. ఈ బస్సు పెద్దాపురం మరిడమ్మ, కాండ్రకోట నూకాలమ్మ, చిన్న తిరుపతి శృంగార వల్లభస్వామి, తాటిపర్తి అపర్ణాదేవి, పి. మల్లవరం సుబ్రహ్మణేశ్వరస్వామి, పిఠాపురం పురుహూతిక అమ్మవారు, మట్లపాలెం మహాలక్ష్మి అమ్మవారి దర్శనంతో ముగుస్తుందన్నారు. ఈ యాత్రకు వెళ్లాలనుకునే వారు 73829 10869 నంబర్‌లో సంప్రదించాలన్నారు.